

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 11, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# సరిహద్దుల్లో సంబురం..



## ముగ్గురు మంత్రులకు ఖమ్మం శివారులో ఘన స్వాగతం..

వనం నాగయ్య, కెరటం న్యూస్

**తెలంగాణ రాష్ట్ర** మంత్రులుగా ప్రమాణ శ్వీకారం చేసి తొలి విడత అసెంబ్లీ సమావేశాలను సైతం పూర్తి చేసుకుని జిల్లాలో అడుగు పెట్టిన ముగ్గు రు మంత్రులకు కార్యకర్తలు జిల్లా సరిహద్దుల్లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు, సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి గా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ శ్వీకారం చేసిన విషయం విదితమే. కాగా ఇందులో తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల రాజకీయ నేపధ్యం కలిగి ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర పని చేసిన అనుభవం కలిగిన నేత. అలాగే భట్టి విక్రమార్క మాత్రం ఇప్పటి వరకు మంత్రిగా పని చేసిన అనుభవం లేనప్పటికీ డిప్యూటీ స్పీకర్ గా, ఛీఫ్ విప్ గా పని చేశారు. ఇక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం పదేళ్ల రాజకీయ జీవితంలోనే ఒకసారి ఎంపీగా ఎన్నికై, ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్ కు సైతం సవాల్ చేసి తాజాగా రాష్ట్ర మంత్రిగా కొలువయ్యారు.



### నాయకన్ గూడెం వద్ద భారీ ప్రదర్శనతో ఆహ్వానం..

మునుపెన్నడూ లేని విధంగా జిల్లాకు మూడు మంత్రి పదవులను మోసుకొస్తున్న ముగ్గురు మొనగాళ్లకు ఉమ్మడి జిల్లా మిగతా 2లో..



## రాములోరి సన్నిధిలో ముగ్గురు మంత్రులు

- ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ..

2

## ఎస్సీ వర్గీకరణపై 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీ

- తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి
- మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర ఛైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీకి కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి , మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర ఛైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు .




ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో..

# సరిహద్దుల్లో సంబురం..

(మొదటిపేజీ తరువాయి..)

నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దుల్లోని నాయకన్ గూడెం వద్దకు భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు ముగ్గురు నేతలకు సాదర స్వాగతం పలికారు. నేతలపైన పూల వర్షం కురిపిస్తూ భారీ గజ మాలని ధరింపజేశారు. అనంతరం పెద్ద ఎత్తున కార్ల ప్రదర్శనతో జిల్లాలోకి ఆహ్వానం పలికారు. ఆ తర్వాత జిల్లాలోకి ప్రవేశించిన ముగ్గురు మంత్రులు జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని కాసేపు నాయకులతో ముచ్చటించిన తర్వాత ఖమ్మం బస్టాండ్ కి చేరుకుని మహాలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేసిన ఉచిత బస్ సౌకర్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు కొత్తగూడెం బయలుదేరి వెళ్లారు.

గ్రాండ్ ఎంట్రీ..

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముగ్గురు కీలక నేతలు మంత్రుల హోదాలో తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మం రావడంతో కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్దకు అభిమానులు భారీగా చేరుకున్నారు. భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు నాయకన్ గూడెం బస్టాండ్ సెంటర్లోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ప్రచార రథంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల తనయుడు యుగేందర్, రామూర్తి నాయక్, రామసహాయం నరేష్ రెడ్డి , చావా శివ రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కూసుమంచి




మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ , కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కొంగర జ్యోతిర్మయి, యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, మహమ్మద్ హాఫిజుద్దీన్, ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు , కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీ

(మొదటిపేజీ తరువాయి..)

18 , 19 తేదీల్లో జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మాదిగ సోదరులు భారీగా తరలి రావాలని కోరారు . ఎస్సీల రిజర్వేషన్‌ను 20 శాతానికి పెంచాలని, అందులో మాదిగలకు 12 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కమ్యూనిటీగా ఉన్న మాదిగ కులానికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని కోరారు . ఈ సమావేశంలో మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షుడు నెమలి కిషోర్ , ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , నాయకులు నామవరపు ఈశ్వర్ , సిద్దాల తిరుమలరావు , నీరుడు గోపాలకృష్ణ , బొల్లం కళ్యాణ్ , మనోహర్ , రాజా , అంబేద్కర్ , కొమ్ము విజేత పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

డిసెంబర్ 10 వ తేదీన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం మధిర ముస్లిం మైనార్టీ గురుకుల స్కూల్ అండ్ కాలేజ్ (బాయ్స్) నందు మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ మానవ హక్కులు ఇప్పటినుంచి ఉన్నవి కాదు ఎప్పటినుంచో ఉన్నవి వాటిని అవగాహన చేసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చట్టాలు అందరికీ సమాన స్వేచ్ఛ, సమానత్వం,లింగ, వర్గ, వర్ణ, కుల, మత బేధం లేకుండా ఉండాలని తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు గారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి భారత రాజ్యాంగం లోని హక్కులు ప్రతి ఒక్కరూ తెలుసుకొని యువత అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దాసుగారు మాట్లాడుతూ మధిర లో ఇలాంటి అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ టీం వారందరిని జడ్జి కార్తీక్ రెడ్డి గారు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్స్ కోట వెంకట్, కె.వి.ఆర్ పాల్గొన్నారు.







## రాములోరి సన్నిధిలో ముగ్గురు మంత్రులు



■ ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటి

భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి

ఆదివారం భద్రాద్రి రాముని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రులకు స్వాగతం పలికిన భద్రాద్రి దేవాలయం అధికారులు, అర్చకులు. రామాలయం అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు. లక్ష్మీ తాయారమ్మ ఆలయంలో మంత్రులకు వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులు మంత్రులకు స్వామివారి చిత్రపటం ఇచ్చి ప్రసాదాన్ని అందజేసిన దేవాలయం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి. దర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క తెలంగాణ ప్రజల ఇష్టాలు, కోరికలకు అనుగునంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందని చెప్పారు. భద్రాద్రి ఆలయం మతసామరస్యానికి ప్రతీకని చెప్పారు. రాములవారి పెళ్ళికి ముస్లిం రాజు తానిషా ప్రభువు ముత్యాల తలంబ్రాలు పంపి మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకికవాదాన్ని పెంపొందించారన్నారు. తమ ప్రభుత్వం దేశంలో లౌకికవాదం ఎల్లప్పుడు విలసిల్లాలని కోరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పారు. ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ఈ దేశాన్ని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని రాముల వారిని వేడుకున్నామని చెప్పారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి భద్రాద్రి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.





## డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి మధిరకు భట్టి విక్రమార్క

- ప్రోటోకాల్ నిబంధనల మేరకు బందోబస్తు చర్యలను చేపట్టిన సీఐ వసంత్ కుమార్, పట్టణ ఎస్ఐ రాజేష్

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆదివారం మధిరకు రానున్నారు. మధిరలో జరిగే ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కు డిప్యూటీ సీఎం హోదాలో ప్రత్యేక ప్రోటోకాల్ ను అమలు చేస్తూ ఆ మేరకు బందోబస్తు చర్యలను చేపట్టారు. ప్రత్యేక పోలీస్ సిబ్బందితో ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ బందోబస్తు చర్యల లో భాగంగా ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు ఇతర మాన్యువల్ మేరకు సూచనలను మదిర సీఐ వసంత్ కుమార్ ఇచ్చారు.



## యూత్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

సన్నిధానం లక్ష్మీ నరసమ్మ పితృవర్యులు కీర్తిశేషులు సన్నిధానం గోపాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం లోనీ వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ వాసవి క్లబ్ అధ్యక్షులు చల్ల సత్యనారాయణ వేముల నవీన్ కుమార్ శనగవరపు వెంకటేశ్వరరావు రామాలయం ధర్మకర్త శ్రీ చలువాది కృష్ణమూర్తి గారు రిటైర్డ్ ఆర్టీసీ తదితరులు పాల్గొని అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించిన లక్ష్మీనరసమ్మ కి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మధిరలో ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

డిసెంబర్ 10 వ తేదీన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం మధిర ముస్లిం మైనార్టీ గురుకుల స్కూల్ అండ్ కాలేజ్ (బాయ్స్) నందు మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ మానవ హక్కులు ఇప్పటినుంచి ఉన్నవి కాదు ఎప్పటినుంచో ఉన్నవి వాటిని అవగాహన చేసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చట్టాలు అందరికీ సమాన స్వేచ్ఛ, సమానత్వం,లింగ, వర్గ, వర్ణ, కుల, మత బేధం లేకుండా ఉండాలని తెలియజేశారు.హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు గారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి భారత రాజ్యాంగం లోని హక్కులు ప్రతి ఒక్కరూ తెలుసుకొని యువత అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దాసుగారు మాట్లాడుతూ మధిర లో ఇలాంటి అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ టీం వారందరిని జడ్జి కార్తీక్ రెడ్డి గారు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్స్ కోట వెంకట్, కె.వి.ఆర్ పాల్గొన్నారు.

### డాక్టర్ ఎం.ఎఫ్.గోపీనాథ్ తదితరులపై పెట్టిన 'ఉపా' చట్టాన్ని, కాంగ్రెస్, వామపక్షాలు, ప్రజా సంఘాలపై పెట్టిన కేసులన్నింటిని

# జిల్లా మంత్రులు రద్దు చేయించాలి

- సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారత్ బచావో వేదికలో పనిచేస్తున్న ప్రముఖ వైద్యుడు డా॥ ఎం.ఎఫ్. గోపీనాథ్, గాదె ఇన్నయ్య, జంజర్ల రమేష్ తదితరులపై బిజెపి%--%బిఆర్ఎస్ ప్రభుత్వాలు పెట్టిన ఉపా చట్టాన్ని ఉపసంహరించాలని నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2014 నుండి ఖమ్మం జిల్లాలో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించబడ్డాయని చెప్పారు. శాంతియుతంగా, చట్టబద్దంగా జరిపిన ఉద్యమాలపైన బిఆర్ఎస్ ప్రభుత్వం కేసులు బనాయించిందని, ఆర్టీసి కార్మికుల సమ్మె, ఎన్.ఆర్.సి., సిఎఎ లకు నిరసన,



కరోనా సహాయక చర్యల కోసం, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులకు మద్దతు కార్యక్రమాలపై కేసులు పెట్టారన్నారు. ఈ సందర్భంగా వామపక్షాలు, కాంగ్రెస్, ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులపై డజన్ల కొద్దీ కేసులు అక్రమంగా బనాయించారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ అక్రమ కేసులన్నింటిని ఉపసంహరింపచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలపైన, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పౌరులపైన పెట్టిన అన్ని కేసుల్ని రద్దుచేసి ప్రజాస్వామ్య సాంప్రదాయానికి పెద్దపీట వేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎ.జబ్బార్, నవీన్‌రెడ్డి, షేక్ మీరాసాహెబ్, దొంగల తిరుపతిరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

### మల్లు బట్టి విక్రమార్క గెలుపు అనంతరం

# మొక్కులు తీర్చుకుంటున్న గ్రామస్తులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మధిర శాసనసభ స్థానం నుంచి అఖండ మెజారిటీ సాధించి రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రిగా మంత్రివర్యులుగా పదవిని అలంకరించిన సందర్భంగా మధిర మండలం జాలిముడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తడికమల్ల ప్రభాకర్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గులు కృష్ణారెడ్డి గ్రామ ఉప సర్పంచ్ బొగ్గుల పద్మావతి ల ఆధ్వర్యంలో ఈరోజు



మునకోళ్ల గ్రామంలో గల అంకమ్మ తల్లి దేవస్థానం నందు మొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శూరంశెట్టి కిషోర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంపా వెంకటేశ్వర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మణికంఠ రెడ్డి కారుమంచి వెంకటేశ్వర్లు మైలవరపు చక్రి మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కుబడి తీరుస్తున్న సర్పంచ్ న్యాయవాది గ్రామస్తులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అధికారంలోకి రావాలని ఆ ఎన్నికల్లో భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు విజయం సాధించి ఉన్నత స్థానాన్ని అధిష్టించాలని ఎన్నికల కంటే ముందే మొక్కుకున్న నాగవరప్పాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపొందిన అనంతరం ఆదివారం ఉదయం నాగవరప్పాడు మాజీ సర్పంచ్,న్యాయవాది చావలి రామరాజు ఆధ్వర్యంలో నాగవరప్పాడు నుండి జమలాపురం వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు పాదయాత్ర చేసి స్వామి వారికి మొక్కులు చెల్లించినారు.

ఈ కార్యక్రమంలో మోరుబోయిన కృష్ణ,వినోద్,జడ నాగరాజు ముచ్చు నాగేశ్వరరావు, కోటా అచ్చయ్య, మోదుగు వెంకటేశ్వరరావు,కాలసాని హనుమంతరావు, తోకా సురేష్,నామా వీరయ్య, కోటా కాటమరాజు భీమనబోయిన వెంకటనర్సయ్య, చావలి బాలరాజు, తోకా గోపాలరావు పాల్గొన్నారు.





## ఆత్కూర్‌లో ఉద్రిక్తత

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణం ఆత్కూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ అబ్బూరి రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని ఆత్కూర్ క్రాస్ రోడ్ లోని గతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అబ్బూరి సర్కిల్ పేరును తొలగించేందుకు వచ్చిన ఆర్ అండ్ బి అధికారులు.అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న గ్రామస్తులు అధికారులతో గ్రామస్తుల వాగ్వాదం.







# అంబరాన్ని తాకిన సంబరం

## పండుగలా శ్రీ బాలాజీ ఎస్టేట్స్ దశాబ్ది ఉత్సవం

## అట్టహాసంగా లోహిత పుట్టినరోజు వేడుకలు

- పదేండ్లుగా 'శ్రీ బాలాజీ ఎస్టేట్స్' తిరుగులేని ప్రస్థానం..
- వేలాది మందికి ఉపాధి కల్పించిన సంస్థ
- సీఎండీ వత్సవాయి రవిని అభినందించిన ప్రముఖులు
- ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**ఉమ్మడి ఖమ్మం,** నలగొండ, వరంగల్ జిల్లాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో తిరుగులేని జైత్రయాత్రను కొనసాగిస్తూ దినదిన ప్రవర్ధమానమై శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్స్ సంస్థ పదేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన దశాబ్ది వేడుకలు అంబరాన్ని తాకాయి. శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్స్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి నేతృత్వంలో ఈ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఇదే వేడుకల్లో సీఎండీ వత్సవాయి రవి ముద్దుల కూతురు లోహిత బర్త్‌డే వేడుకలు సైతం ఇదే వేదికపై అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది కస్టమర్లు, సంస్థ ఉద్యోగుల సమక్షంలో పండుగలా జరిగిన ఈ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కళా ప్రదర్శనలు సభికులను మంత్ర ముగ్దులను చేశాయి. దినదిన ప్రవర్ధమానమై తన వ్యాపారాన్ని వివిధ జిల్లాలకు విస్తరించిన శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్స్ సంస్థకు చెందిన ఉద్యోగులు, కస్టమర్లు నలగొండ, వరంగల్, సూర్యాపేట, తొర్రూరు, కోదాడ, కొత్తగూడెం, ఖమ్మం, మిర్యాలగూడ ప్రాంతాలనుండి వందలాదిగా తరలివచ్చారు.

### దశాబ్ది ఉత్సవాలు అదుర్స్..

ఆదివారం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో ఉదయం ప్రారంభమైన శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్స్ సంస్థ దశాబ్ది ఉత్సవాలు నిర్విరామంగా, వేలాది మంది హర్షధ్వానాలు, కేరింతల నడుమ పండుగలాంటి వాతావరణంలో సాయంత్రం వరకూ కొనసాగింది. గడిచిన పదేండ్ల కాలంలో దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతూ, రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని ఉమ్మడి ఖమ్మం, నలగొండ, వరంగల్ జిల్లాల్లో ఏకంగా **70**కి పైగా వెంచర్లను నెలకొల్పి వేలాది మంది కస్టమర్లను సొంతం చేసుకున్న శ్రీ బాలాజీ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్స్ సంస్థ దాదాపు **3**వేలకు పైగా ఉద్యోగులకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తూ అనేక మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తోందని పలువురు ప్రముఖులు కొనియాడారు. పదేండ్ల కిందట ఒక మంచి ఆశయంతో నెలకొల్పిన ఈ సంస్థ ప్రజల మన్ననలు అందుకుంటూ అనేక సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ తన జైత్రయాత్రను కొనసాగిస్తూ కస్టమర్లలో విశ్వసనీయతను కాపాడుకుంటోందని కార్యక్రమానికి విచ్చేసిన అనేక మంది ప్రముఖులు గుర్తుచేసుకున్నారు. పోటీ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామి సంస్థగా ఎదిగిందన్నారు.

### అట్టహాసంగా లోహిత పుట్టిన రోజు వేడుకలు..

రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామి సంస్థగా ఎదిగిన శ్రీబాలాజీ ఎస్టేట్స్ ఆదివారం దశాబ్ది ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్న వేళ సీఎండీ వత్సవాయి రవి ముద్దుల కూతురు లోహిత పుట్టినరోజు వేడుకలు సైతం ఇదే వేదికపై ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లోహిత కేక్ కట్ చేసి తల్లిదండ్రులకు తినిపించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన వేలాది మంది కస్టమర్లు, సంస్థ ఉద్యోగులు లోహితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, పదికాలాల పాటు చల్లగా ఉండాలని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలు నృత్య కార్యక్ర మాలు, కల్చరల్ కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం అందరూ కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా సీఎండీ వత్స వాయి రవి పలువురిని మొమెంటోలతో సత్క రించారు. ఈ సందర్భంగా సూదూర ప్రాంతాలనుండి వచ్చి శ్రీబాలాజీ ఎస్టేట్స్ దశాబ్ది ఉత్సవాలను దిగ్విజయం చేసిన ప్రతీ ఒక్కరికీ సీఎండీ వత్సవాయి రవి కృతజ్ఞతలు తెలిపారు.




